ధాన్యం దిగుమతి చేసుకోం

- రైస్‌మిల్లర్ల స్పష్టీకరణ
- తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైస్‌మిల్లర్స్ అసోసియేన్ జిల్లా అధ్యక్షుడు నాగరాజు

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 30 (నమస్తే తెలంగాణ): తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే వరకు రైతుల నుంచి ధాన్యం దిగుమతి చేసుకోమంటూ మిల్లర్లు స్పష్టం చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం రా రైస్‌మిల్లు యజమానులు కలెక్టర్ సందీప్‌కుమార్ ఝాకు సమీకృత కలెక్టరేట్‌లో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రైస్‌మిల్లర్స్ అసోసియేన్ జిల్లా అధ్యక్షుడు పబ్బ నాగరాజు మాట్లాడుతూ, మిల్లింగ్ చార్జీలు పక్క రాష్ట్రాల్లో రూ.130 నుంచి రూ.200 వరకు చెల్లిస్తుండగా.. మన రాష్ట్రంలో మాత్రం రూ.30మాత్రమే ఇస్తామనడం సరికాదన్నారు. పాత గన్నీ సంచుల ధర విషయంలో ప్రభుత్వం విడుదల చేసిన జీవోలో స్పష్టత లేనందున దిగుమతి చేసుకోవడం సాధ్యంకాదన్నారు. ప్రభుత్వం నుంచి స్పష్టమైన జీవో వచ్చిన తర్వాతనే ధాన్యం దిగుమతి చేసుకుంటామని తెలిపారు. తమ డిమాండ్లను అంగీకరిస్తే రైతు నుంచి ఒక్క గ్రాము కూడా ఎక్కువ ధాన్యం తీసుకోమన్నారు. కొనుగోలు కేంద్రాల్లో సరైన సౌకర్యాలు లేవని, ధరలు కూడా విపరీతంగా పెరినందున తమకు గిట్టుబాటు కావడంలేదన్నారు. ప్రభుత్వం నుంచి అనుకూలమైన జీవో వస్తే తప్పకుండా సహకరిస్తామని తెలిపారు. మిల్లర్ల యజమానులు ఉన్నారు.

విజిబుల్ పోలీసింగ్‌పై దృష్టి సారించాలి : ఎస్పీ

వేములవాడ, అక్టోబర్ 30: ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ పట్టణంలో విజిబుల్ పోలీసింగ్ విధానాన్ని మరింత పటిష్టం చేయాలని ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్పీ సందర్శించారు. రికార్డులను పరిశీలించి, నమోదైన కేసుల వివరాలను తెలుసుకోవడంతోపాటు స్వాధీనం చేసుకున్న వాహనాలను పరిశీలించి, పట్టణ సీఐ వీరప్రసాద్‌కు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలకు మరింత చేరువయ్యేలా పోలీస్ విధులు ఉండాలని, వేములవాడకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విజిబుల్ పోలీసింగ్‌పై దృష్టిసారించాలన్నారు. విలేజ్ పోలీస్ అధికారులు స్టేషన్ పరిధిలోని గ్రామాలు, వార్డులు పర్యటిస్తూ ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్టం చేయాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో వివిధ విభాగాలను పరిశీలించారు. జిల్లాలో గంజాయి నివారణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్పీ వెంట ఏఎస్పీ శేషాద్రినీ రెడ్డి, పట్టణ సీఐ వీరప్రసాద్, ఎస్ఐలు రమేశ్, రాజు, సిబ్బంది ఉన్నారు.

సాంకేతిక నైపుణ్యం పెంచుకోవాలి

ముస్తాబాద్, అక్టోబర్ 30: సాంకేతిక నైపుణ్యంతోనే కేసుల ఛేదించడం సులభతరం అవుతుందని ఎస్పీ అఖిల్‌మహాజన్ సూచించారు. ముస్తాబాద్ పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. ప్రజలకు ఠాణాపై నమ్మకం కలిగేలా చూడాలన్నారు. ఇక్కడ ఎస్ఐ గణేశ్, సిబ్బంది ఉన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి తెలియజేయడమేమనగా నా క్లైంట్ రేగులపాటి రామ్మోహన్ రావు గారికి తన తండ్రి కీ.శే. రేగులపాటి దామోదర్ రావు గారి మరణాంతరం క్రింది షెడ్యూల్ ప్రాపర్టీ సంక్రమించినది. వృత్తి రీత్యా నా క్లైంట్ అమెరికాలో పనిచేస్తున్నాడు, తను దేశంలో లేని సమయంలో కొందరు వ్యక్తులు క్రింది షెడ్యూల్ ప్రాపర్టీని అక్రమంగా వారిపై మార్చుకున్నారు, ఈ విషయం తెలిసిన నా క్లైంట్ సంబంధించిన వ్యక్తులపై సిరిసిల్ల ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టులో డిక్లరేషన్ సూట్ దావా O.S. No. 146 of 2024 నమోదు చేసినారు. కావున న్యాయవిచరణ జరుగు సమయంలో క్రింది తెలిపిన షెడ్యూల్ ప్రాపర్టీని అమ్మడం గాని కొనడం గాని జరిగినచో అక్రమంగా భావించబడును మరియు వారిపై తగిన న్యాయపరమైన చర్యలు తీసుకోబడును.

షెడ్యూల్ ప్రాపర్టీ

ఓబులాపురం గ్రామం, ఇల్లంతకుంట మండలం, రాజన్న సిరిసిల్ల డిస్ట్రిక్ లోని సర్వే నెంబర్ 266 మరియు 270 మొత్తం విస్తీర్ణం Ac. 1.17 గుంటలు మరియు 0.29 గుంటలు.

ఇట్లు: Sd/- BOOSA SHIVA CHANDRA
RECHERLA ANIL & KOREPU RAKESH
Advocates and Solicitors
R/o: H.No. 2-8-85/1, Mukarampura, Karimnagar Town and District. Cell: 9491995886.

నమస్తే తెలంగాణ CLASSIFIED

కావలెను

jobs Apply Now!

★ కరీంనగర్ ప్రశాంత్‌నగర్ లోని హిమాలయ మినరల్ వాటర్ ప్లాంట్‌లో పనిచేయుటకు డ్రైవర్లు మరియు హెల్పర్లు (M/F) కావలెను. భోజనం+వసతి కల్పించబడును. సంప్ర॥ సెల్: 7981054327, 7093413912
NTK-335404

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

పార్టీల ప్రజాప్రతినిధులతో ఆర్డీవో సమావేశం

వేములవాడ రూరల్, అక్టోబర్ 30: వేములవాడ తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్ వివిధ రాజకీయపార్టీల ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాజేశ్వర్ మాట్లాడుతూ, ఓటర్ జాబితా డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేయబడిందనీ, మొత్తం 2,27,513 మంది ఓటర్లుగా నమోదయ్యారన్నారు. ఈ డ్రాఫ్ట్ పబ్లికేషన్‌లో పేర్ల నమోదు, అభ్యంతరాలను నవంబర్ 11 వరకు తీసుకుంటారన్నారు. తుది ఓటరు జాబితను జనవరి 6న ప్రకటిస్తామన్నారు. అదేవిధంగా శాసన మండలి పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఓటరు నమోదు ప్రక్రియ ప్రారంభమైందన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు నిత్యానందరావు, నరేందర్, రామస్వామి గౌడ్, తహసీల్దార్ మహేశ్, ఎలక్షన్ నాయబ్ తహసీల్దార్ శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

ఫారెస్ట్ భూమిని చదును చేస్తే చర్యలు

రుద్రంగి, అక్టోబర్ 30 : ఫారెస్ట్ భూమిని చదును చేస్తే చర్యలు తీసుకుంటామని ఎఫ్ ఆర్‌వో ఎండీ ఖలీలుద్దీన్ అన్నారు. మండల కేంద్రంలో వరి ధాన్యం ఆరబోయడానికి మార్కెట్ యార్డులో సరైన స్థలంలేక పోవడంతో దాదాపు 400 మంది రైతులు బుధవారం గ్రామ శివారులోని నాగారం చెరువుకు వెళ్లే ప్రాంతంలోని నీలగిరి, ఫారెస్టు చెట్లను తొలగించి చదును చేసేందుకు ప్రయత్నించగా, ఫారెస్టు, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని నిలిపేశారు. ధాన్యం ఆరబోయడానికి రెవెన్యూ భూమిని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎఫ్ఆర్‌వో రాఘవేంద్ర రావు, ఫారెస్టు సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్య వంతమైన సమాజంలో అంగన్‌వాడీల పాత్ర కీలకం

ముస్తాబాద్, అక్టోబర్ 30 : ఆరోగ్య వంతమైన సమాజంలో అంగన్‌వాడీల పాత్ర కీలకమని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ రాజం పేర్కొన్నారు. మండలంలోని పోతుగల్‌లో అంగన్‌వాడీ కేంద్రంలో సెక్టార్ అంగన్‌వాడీలకు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఆరోగ్య వంతమైన సమాజం కోసం గర్భిణులతో పాటు పుట్టిన బిడ్డ ఆరోగ్యంగా ఉండాలని బలవర్ధకమైన పోషకాహారం అందిస్తుందని, చిన్నారులను పాఠశాలకు వెళ్లే స్థాయి వరకు అంగన్‌వాడీ కేంద్రాలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయన్నారు. సూపర్‌వైజర్ అంజలి, మహిళా సాధికారిక కోఆర్డినేటర్ రోజ అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

వంతెన నిర్మాణ పనులు పూర్తి చేయాలి

వీర్నపల్లి, అక్టోబర్30: వంతెన నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు జాలపల్లి మనోజ్‌కుమార్ అన్నారు. మండలంలోని అడవిపదిర వాగు వద్ద గ్రామస్తులతో కలిసి బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేసిందన్నారు. కానీ, ప్రస్తుతం వంతెన నిర్మాణ పనులను కాంట్రాక్టర్ మధ్యలోనే ఆపివేశారన్నారు. ఐకేపీ కొనుగోలు కేంద్రానికి లారీలు రావడానికి ఇబ్బందుఅవుతున్నాయని పేర్కొన్నారు. వాగుపై మట్టితో తాత్కాలిక రోడ్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులు వెంటనే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు. నేతలు బాబు, రాజం, శంకర్, రాములు, తదితరులు ఉన్నారు.

విద్యుత్ బిల్లుల పెంపు నిర్ణయాన్ని ఈఆర్‌సీ ఉపసంహరించుకోవడం బీఆర్ఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచన మేరకు ఈఆర్‌సీ ఈ నిర్ణయం తీసుకున్నదని వారు తెలిపారు. ఈ క్రమంలో బుధవారం జిల్లా వ్యాప్తంగా తెలంగాణ తొలి సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు

వేములవాడ: రాజన్న ఆలయం ఎదుట నినదిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఎల్లారెడ్డిపేట: గొల్లపల్లిలో కేసీఆర్, కేటీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న నాయకులు

ఈఆర్‌సీని ఒప్పించింది కేటీఆరే

- ప్రజలపై చార్జీల భారం పడకుండా చేసింది ఆయనే..
- నినదించిన బీఆర్ఎస్ శ్రేణులు .. జిల్లాలో సంబురాలు
- తెలంగాణ తొలి సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం

సిరిసిల్ల టౌన్ : కేసీఆర్, కేటీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న రవీందర్‌రావు, ఆగయ్య, చక్రపాణి, నాయకులు

ఈఆర్‌సీ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

సిరిసిల్ల టౌన్, అక్టోబర్ 30: విద్యుత్ వినియోగదారులపై భారం వేయవద్దన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచన మేరకు ఈఆర్‌సీ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని నాఫ్స్‌కాబ్ మాజీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ఆధ్వర్యంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చిత్రపటాలకు నాయకులతో కలిసి వారు పాలాభిషేకం చేశారు. పటాకులు కాల్చి.. స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొండూరి మాట్లాడుతూ, సమావేశానికి కేటీఆర్ హాజరై.. విద్యుత్ బిల్లుల పెంపుతో ప్రజలపై పడే భారాన్ని వివరించడంతో సదరు నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నదని తెలిపారు. గత పదేండ్లలో ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా పని చేసిన కేటీఆర్ ఈఆర్‌సీకి అందించిన సూచనతో విద్యుత్ భారం ప్రజలపై పడకుండా చూశారన్నారు. అదేవిధంగా 25 హెచ్‌పీల వరకు విద్యుత్ సబ్సిడీ అమలులోకి వచ్చిందన్నారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ, విద్యుత్ చార్జీల పెంపు నిర్ణయాన్ని ఈఆర్‌సీ ఉపసంహరించుకోవడంలో కేటీఆర్ కీలకంగా కృషి చేశారన్నారు. విద్యుత్ చార్జీల పెంపును అడ్డుకున్న తరహాలో భవిష్యత్‌లో ప్రజల సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీ ముందుండి పోరాటం చేస్తుందని తెలిపారు. ఇక్కడ బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, నేతలు ఆకునూరి శంకరయ్య, మ్యాన రవి, కుంబాల మల్లారెడ్డి, దిడ్డి రాజు, గజబీంకార్ రాజన్న, సురేందర్‌రావు, సురేశ్‌నాయక్, కొమ్ము బాలయ్య, నర్సాగౌడ్, మాట్ల మధు, పడిగెల మానస, పూసపల్లి సరస్వతి, కమ్మరి రాజారాం, రాపెల్లి లక్ష్మీనారాయణ, దార్ల సందీప్, అడ్డగట్ల మురళి, పోచవేని ఎల్లయ్య యాదవ్, చాంద్‌పాషా, కొండ శంకర్, తుమ్మ రాజు, పడిగెల రాజు, మెంగని మనోహర్, జక్కుల యాదగిరి, రిక్కుమల్లె సంపత్, తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ, అక్టోబర్ 30: పట్టణంలోని రాజన్న ఆలయం ఎదుట బీఆర్ఎస్ నాయకులు సంబురాలు జరుపుకొన్నారు. పటాకులు కాల్చి, స్వీట్లు తినిపించారు. ఇక్కడ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డి, సెస్ వైస్ చైర్మన్ తిరుపతి, పీఏసీఎస్ చైర్మన్లు తిరుపతిరెడ్డి, బండ నర్సయ్యయాదవ్, పార్టీ మండలాధ్యక్షులు గొస్కుల రవి, మాల్యాల దేవయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి కందుల క్రాంతికుమార్, కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, జోగిన శంకర్, సిరిగిరి రామచందర్, నరాల శేఖర్, గోలి మహేశ్, నేతలు రామతీర్థపు రాజు, నీలం శేఖర్, కుమ్మరి శ్రీనివాస్, వెంగళ శ్రీకాంత్‌గౌడ్, కమలాకర్‌రెడ్డి, అంజనీకుమార్, కే కనుకయ్య, లిక్కిడి మహేందర్, సుమన్, వెంకట్‌రెడ్డి ఉన్నారు.

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 30: గొల్లపల్లిలోని రెండో చౌరస్తాలో తెలంగాణ తొలి సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చిత్రపటానికి పార్టీ శ్రేణులు పాలాభిషేకం ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వర్స కృష్ణహరి, మాజీ జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, ఏఎంసీ మాజీ చైర్మన్ అందె సుభాష్, కొండ రమేశ్, నేతలు అందె సురేశ్, సింగారం దేవరాజు, శ్రీనివాస్‌రెడ్డి, జబ్బార్, నర్సింహులు, మధు, బాబు, ఆశీర్వాదం, జుబేర్, నాగరాజు, లింగం, నాయకులు, తదితరులు ఉన్నారు.

ముస్తాబాద్, అక్టోబర్ 30: విద్యుత్ బిల్లుల పెంపుతో నిర్ణయాన్ని ఈఆర్‌సీ ఉపసంహరించుకోవడంతో జిల్లా కేంద్రంలో నిర్వహించిన సంబురాలకు మండలం నుంచి బీఆర్ఎస్ శ్రేణులు తరలివెళ్లారు. ఇక్కడ మండలాధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు, నాయకుడు కొమ్ము బాలయ్య ఉన్నారు.

ముస్తాబాద్ : జిల్లా కేంద్రంలో ..

రైస్ మిల్లర్లు సహకరించాలి

కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

కలెక్టరేట్, అక్టోబర్ 30: ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా మిల్లులో ధాన్యం దించుకొని రైస్ మిల్లర్లు సహకరించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. సమీకృత కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో జిల్లాలోని రా, బాయిల్డ్ రైస్‌మిల్లుల బాధ్యులతో బుధవారం కలెక్టర్, అదనపు కలెక్టర్ భీమ్యానాయక్‌తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైస్ మిల్లర్లకు ప్రభుత్వ నిబంధనలు వివరించారు. తమకు ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలు, బ్యాంక్ గ్యారంటీ, టెస్ట్ మిల్లింగ్, బియ్యం అందించే గడువు పెంచాలన్నారు. గన్నీ బ్యాగుల సమస్య పరిష్కరించాలని రైస్ మిల్లర్లు కోరారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, రైతుల సౌకర్యార్థం జిల్లాలో ఇప్పటిదాకా 152 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి వసంతలక్ష్మి, పౌర సరఫరాల శాఖ మేనేజర్ రజిత, డిప్యూటీ తహసీల్దార్లు (సిఎస్), రా, బాయిల్డ్ రైస్ మిల్లుల బాధ్యులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై అవగాహన కల్పించాలి

కలెక్టరేట్, అక్టోబర్ 30 : జిల్లాలోని ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. బుధవారం వైద్యారోగ్య శాఖపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ దవాఖానల్లో డెలివరీలు, ఎయిడ్స్, టీబీ, కుష్టు తదితర కేసులపై చర్చించారు. జిల్లాలో మొత్తం టీబీ కేసులు 831, ఎయిడ్స్ కేసులు 550, కుష్టు కేసులు 14 ఉన్నాయని జిల్లా వైద్యాధికారి వసంతరావు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. సాంస్కృతిక కళాకారులతో విద్యాలయాలు, రద్దీ ప్రాంతాల్లో ఎయిడ్స్, టీబీ, డ్రగ్స్ వాడడంతో ఇబ్బందులు, జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఇక్కడ జిల్లా వైద్యాధికారి ఎం వసంత రావు, డిప్యూటీ డీఎంహెచ్‌వోలు రాజగోపాల్, రజిత తదితరులున్నారు.

కనుల పండువలా మహాలింగార్చన

ముస్తాబైన రాజన్న ఆలయం

వేములవాడ టౌన్, అక్టోబర్ 30 : రాజన్న ఆలయంలో మాసశివరాత్రి సందర్భంగా బుధవారం ఉదయం ఆలయ అర్చకులు స్వామివారికి ఘనంగా పూజలు నిర్వహించారు. ఉదయం ప్రాతఃకాల పూజల అనంతరం ఆలయ అర్చకులు మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. అద్దాలమండపంలో అర్చకులు మహాలింగార్చన నిర్వహించారు.

ముస్తాబైన రాజన్న ఆలయం

దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని రాజన్న ఆలయం ముస్తాబు అయింది. విద్యుత్‌దీపాల మధ్య దేదీప్యమానంగా వెలుగొందుతోంది.

కాంగ్రెస్ నేతలు నోరు అదుపులో పెట్టుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

సిరిసిల్ల టౌన్, అక్టోబర్ 30 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని, ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకోకపోతే చూస్తూ ఊరుకోబోమని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ మాట్ల మధు హెచ్చరించారు. బుధవారం సిరిసిల్ల ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిరిసిల్లలో జరిగిన ఈఆర్ఏసీ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రజల పక్షాన వినిపించిన గొంతుకతో విద్యుత్ చార్జీల పెంపు నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవడం

బీఆర్ఎస్ నాయకులు మాట్ల మధు, మెంగని మనోహర్

తో పాటు విద్యుత్ సబ్సిడీని 25హెచ్‌పీ వరకు పెంచిందని గుర్తుజేశారు. ప్రభుత్వ విప్ హోదాలో ఉన్న ఆది శ్రీనివాస్ అజ్ఞానంతో ప్రకటనలు చేస్తున్నారన్నారు. కేటీఆర్, జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యపై విమర్శలు చేస్తే సహించేదిలేదని హెచ్చరించారు. కేటీఆర్ సేన రాష్ట్ర కార్యదర్శి మెంగని మనోహర్ మాట్లాడుతూ, విద్యుత్ చార్జీల పెంపు నిలుపుదల బీఆర్ఎస్ విజయమన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు జక్కుల యాదగిరి, కంచర్ల రవిగౌడ్, దేవదాస్, స్వామి, ప్రేమ్‌కుమార్, అమీర్‌రావు, మహేందర్, రాజేశ్వర్ రావు, శ్రీనివాస్, నరసింహులు ఉన్నారు.

సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

కోనరావుపేట, అక్టోబర్ 30: మండలంలో సమగ్ర ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహించాలని వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్ అధికారులను ఆదేశించారు. బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వం నిర్వహించనున్న సర్వేపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్వే ఎలా చేయాలనే అంశాలపై పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఇక్కడ ఎంపీడీవో శ్రీనివాసమూర్తి, డిప్యూటీ తహసీల్దార్ ఎల్సాని ప్రవీణ్, ఎంపీవో ఆరిఫ్, కార్యదర్శులు, ఏఈలున్నారు.

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 30 : సమగ్ర కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించాలని డీపీవో శేషాద్రి సూచించారు. తంగళ్లపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్వేపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సర్వే లోని అంశాలను పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ జయంత్ కుమార్, ఎంపీడీవో లక్ష్మీ నారాయణ, ఎంపీవో భేగ్ మీర్జా, శిక్షకులున్నారు.

ఇల్లంతకుంట, అక్టోబర్ 30 : కుటుంబ సర్వేలో భాగంగా గ్రామంలోని ప్రతి ఇంటిని సర్వే చేయాలని మండల ప్రత్యేకాధికారి రామకృష్ణ అన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎన్యూమరేటర్లకు శిక్షణ తరగతులను ఆయన పరిశీలించారు. తహసీల్దార్ ఫారూక్, ఎంపీడీవో శశికళ, ఎంఈవో శ్రీనివాస్ గౌడ్, మాస్టర్ ట్రైనర్ సందీప్ రెడ్డి, జగన్ మోహన్, సదానందం, రాజు, అనిల్ కుమార్ పాల్గొన్నారు.

చందుర్తి, అక్టోబర్30 : మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కోసం ఎన్యుమరేటర్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. తహసీల్దార్ సీహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ కుటుంబ సర్వే ఇంటింటికీ వెళ్లి పారదర్శకంగా వ్యవహరించాలని దిశా నిర్దేశం చేసి, పలు సూచనలు చేశారు. అనంతరం మండల రిసోర్స్ పర్సన్స్ మందాడి శ్రీనివాస్ రెడ్డి, మాడిశెట్టి మహేశ్, గడప రఘుపతిరావు ఎమ్యునరేటర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

బోయినపల్లి, అక్టోబర్ 30: పార దర్శకంగా సమగ్ర ఇంటింటి సర్వే, సామాజిక ఆర్థిక, విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే చేయాలని జడ్పీ సీఈవో మండల ప్రత్యేక అధికారి కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో 98 మంది ఎన్యుమరేటర్లకు, 11 మంది సూపర్‌వైజర్లకు శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో శిక్షణ ఇప్పించారు. తహసీల్దార్ నారాయణరెడ్డి, ఎంపీడీవో భీమ జయశీల, ఎంపీవో శ్రీధర్, ఎపీవో సబిత, మండల అధికారులు కార్యదర్శులు, అంగన్‌వాడి కార్యకర్తలున్నారు.

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 30: సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమాచార సేకరణపై అధికారులకు అవగాహన కల్పించారు. మండల పరిషత్‌లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ప్రత్యేకాధికారి అప్జల్ బేగం సర్వేలో పాల్గొనే సిబ్బందికి అవగాహన కల్పించారు. ఎంపీడీవో సత్తయ్య, ఎంపీవో రాజు, తదితరులున్నారు.

పాఠశాలల్లో ముందస్తు దీపావళి సంబురాలు

బోయినపల్లి, అక్టోబర్ 30: విలాసాగర్ ప్రభుత్వ పాఠశాలలో బుధవారం ముందస్తు దీపావళి పండుగను ఉపాధ్యాయులు, విద్యార్థులు జరుపుకొన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులు సమష్టిగా పటాకులు కాల్చారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి దీపావళి శుభాకాంక్షలు చెప్పుకొన్నారు. ఇక్కడ హెచ్ఎం బిలగం శ్రీనివాస్, ఉపాధ్యాయులు, సీఆర్పీ తిరుపతి ఉన్నారు.

రుద్రంగి, అక్టోబర్ 30: మండల కేంద్రంలోని కృష్ణ వేణి టాలెంట్ స్కూల్‌లో విద్యార్థులు పూలతో దీపం ఆకృతి చేసి.. దాని చుట్టూ దీపాలతో అలంకరించి వేడుకలు జరుపుకొన్నారు. ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు, కరస్పాండెంట్ ఎలిగేటి నరేశ్, డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, పడాల సురేశ్, ఉపాధ్యాయులు ఉన్నారు.

సిరిసిల్ల రూరల్, అక్టోబర్ 30: తంగళ్లపల్లిలోని శ్రీ సరస్వతీ శుభోదయం ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో బుధవారం ముందస్తుగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో దీపావళి సంబురాలు ఘనంగా జరుపుకొన్నారు. ఇక్కడ ప్రిన్సిపాల్ మాధవిల తారెడ్డి, ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జి పద్మశ్రీ కవిత, వాణి, సరిత, కీర్తన, సందీప్, శిరీష, సత్య, ఉపాధ్యాయులు ఉన్నారు.

అకాల వర్షం.. తడిసిన ధాన్యం

ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 30: పలు గ్రామాల్లో బుధవారం కురిసిన అకాల వర్షంతో కొనుగోలు కేంద్రాల్లో రైతుల ధాన్యం తడిసిపోయింది. కొనుగోలు కేంద్రాల నిర్వహణపై రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కేంద్రాలు ప్రారంభించి 15